ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -354 పేజీలు - 08 వెల - 06/-

ఆదివారం 30 మార్చి 2025

## రథ సారథులు కార్యకర్తలే



- టిడిపిలో కార్యకర్తలే ఫస్ట్..తరవాతే నాయకులు
- మనమంతా వారసులమే కానీ..నాయకులం కాము
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు వెల్లడి

**అమరావతి,మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):** ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని... ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసులమని.. పెత్తందారులం కాదన్నారు.

మిగతా 2లో

## ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా...



- జీతాలు ఇవ్వడానికే కష్టంగా మారిన పరిస్థితి
- ఓట్ల కోసం ఫ్రీ పథకాలు సరైనవి కావు
- భవిష్యత్‌లో మళ్లీ అప్పులు పుట్టని పరిస్థితి
- ఏకకాలంలో ఎన్నికలు దేశానికి శ్రేయస్కరం
- ఇందిరాగాంధీ ప్రభుత్వాలను కూల్చడంతోనే అడపాదడపా ఎన్నికలు
- విజయవాడ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**విజయవాడ,మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):** ఫ్రీ పథ కాలతో ఉద్యోగులకు జీతాలుకూడా చెల్లించలేని దుస్థితికి తెలుగు రాష్ట్రాలు వచ్చాయని, అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టు కుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థి తికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనే వి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తిం చాలని చురకలు అంటించారు. ప్రభుత్వ ఆస్తుల ను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని గుర్తుంచుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెల ంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజ లకు ఉపయోగపడే

మిగతా 2లో

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన టిడిపి



- అడిపి అడ్రస్‌ను సవాల్ చేసిన వారే కనుమరుగు
- కోటిమంది సభ్యత్వం కలిగి ఉండడం సామాన్యం కాదు
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ,మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు టీడీపీలో సముచిత స్థానం కల్పించారని ఉద్ఘాటించారు. దేశంలో చరిత్రలో నిలిచిపోయేలా కోటి మంది సభ్యత్వాలతో నడుస్తున్నది అంటే దానికి కారణం యువనేత లోకేష్ అని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఉద్ఘాటిం చారు. టీడీపీ అడ్రస్‌ను సవాల్ చేసిన

మిగతా 2లో

పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు ఉగాది శుభాకాంక్షలు



**సెలవు**

ఉగాది సందర్భంగా కార్యాలయానికి ఆదివారం సెలవు.
కావున సోమవారం పత్రిక వెలువడదు.
పునర్దర్శనం మంగళవారం.

## టిడిపి ఆవిర్భావం రోజు చంద్రబాబు ఎక్కడ..?

- కాంగ్రెస్‌లో ఉంటూ..మామ ఎన్టీఆర్‌పై పోటీ చేస్తానన్నారు
- మాజీ మంత్రి అంబటి రాంబాబు సెటైర్లు



**గుంటూరు,మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):** టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్న వేళ మాజీమంత్రి అంబటి రాంబాబు చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజమైన తెలుదేశం కార్యకర్తలకు, అభిమానులకు శుభాకాంక్షలు అని తెలిపారు. టీడీపీ తెలుగు ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తేవటానికి పుట్టిన

మిగతా 2లో

## మొగల్తూరు, చెరుకుపల్లి హైస్కూల్స్ అభివృద్ధి

■ పవన్ వినతితో మంత్రి లోకేష్ ఆదేశాలు

**అమరావతి,మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):** గ్రామాల అభివృద్ధి స్వరూపం మార్చాలనే దృఢమైన సంకల్పంతో ఉప ముఖ్యమంత్రివ పవన్ కళ్యాణ్ చొరవతో ఈ నెల 28వ తేదీన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల్లో చేపట్టిన గ్రామ అభివృద్ధి సభల ప్రతిఫలాలు వెంటనే కనిపిస్తున్నాయి. రెండు సభల్లోనూ గ్రామస్థులు పాఠశాలలను బాగు చేయాలని కోరారు. దీనికి సంబంధించి అధికారులకు వినతులు అందజేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. విద్యా శాఖ మంత్రి నారా



లోకేష్‌కు పవన్ కళ్యాణ్ మొగల్తూరు, చెరుకుపల్లి హైస్కూల్స్ అభివృద్ధి అంశం తెలియ చేశారు. నారా లోకేష్

మిగతా 2లో

## ఎపిలో మండుతున్న ఎండలు

- పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం



2లో

## మోడీ వచ్చాకను పెరిగిన మొండి బకాయిలు

- ఎగవేత దారుల్లో 28మంది గుజరాత్‌కు చెందినవారే
- సిపిఐ జాతీయా కార్యదర్శి నారాయణ విమర్శలు



2లో

# మొగల్తూరు, చెరుకుపల్లి హైస్కూల్స్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నిర్దేశంతో అధికా రులు సత్వరం స్పందించారు. మొగల్తూరు జడ్పీ హైస్కూలు సమగ్ర అభివృద్ధికి రూ.1.71 కోట్లు-, పెనుగొండ మండలం, చెరుకువాడ జడ్పీ హైస్కూలు అభివృద్ధి కోసం రూ.1.49 కోట్లతో విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అభివృద్ధి సభలో పాఠశాలలను బాగు చేయాలని ప్రజల నుంచి వినతులు అందిన వెంటనే 'మన బడి - మన భవిష్యత్తు' కార్యక్రమం కింద విద్యా శాఖ అధికారులు రెండు పాఠశాలలను సందర్శించి, అక్కడ పెండింగ్ లో ఉన్న పనులు, కావాల్సిన సౌకర్యాలను గుర్తించారు. దీనికి సంబంధించి వెనువెంటనే ఆయా పనులకు ఎంత మేర నిధులు అవసరమవుతాయో ప్రతిపాదనలు సిద్ధం చేసి, నివేదికలు పంపారు. త్వరలోనే ఈ రెండు పాఠశాలల్లోనూ అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. నరసాపురం ఎమ్మెల్యే శ్రీ బొమ్మిడి నాయకర్ గారు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఈ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించనున్నారు.

# మోడీ వచ్చాకను పెరిగిన మొండి బకాయిలు

**- ఎగవేత దారుల్లో 28మంది గుజరాత్‌కు చెందినవారే**

**- సిపిఐ జాతీయా కార్యదర్శి నారాయణ విమర్శలు**



**విజయవాడ,మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):** కార్పొరేట్ సంస్థలను కాపాడుకోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ అబద్ధాలు చెప్పడం విచారకరమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు.. ఒక ప్రముఖ ఛానల్ ప్రధానమంత్రితో నిర్వహించిన సమ్మిట్‌లో దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి లేదని, అభివృద్ధి పెరిగిందని, కాంగ్రెస్ పాలనలో అవినీతి పెరిగిందని చెప్పడం సత్య దూరమని ఆయన అన్నారు. ఎన్. పి. ఎ. కింద 16 లక్షల కోట్లు ఉన్నాయని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ స్వయంగా చెప్పారని, 2014 కంటే ముందు రెండున్నర లక్షల కోట్లు ఉంటే, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 16 లక్షల కోట్లకు అవి చేరుకున్నాయని నారాయణ ధ్వజమెత్తారు.. డబ్బులు ఎగవేతలో ఒక విజయ్ మాల్య తప్ప, 28 మంది గుజరాత్ రాష్ట్రానికే చెందినవారని, ఎక్కువ మొత్తం బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే మొండి బకాయిల పేర్ల మీద కార్పొరేట్ వ్యక్తుల కు డబ్బును మాఫీ చేశారన్నారు. భారతదేశంలో ఉన్న బిలియ నీర్స్ బయటికి వెళ్తామని చెప్పారని, ఇది దేశ సంపద తరలిపో యేది కాదా? అని ప్రశ్నించారు. అభివృద్ధిలో భారతదేశం మూడో స్థానంలో ఉందని చెబుతున్నారని, కానీ 170 దేశాల ఆకలి సూచీలో భారతదేశం 112వ స్థానం ఉన్నదని, పేదల జీవన ప్రమాణాలు పెరగలేదని వాపోయారు. సత్వరమే కేసులు పరిష్కరిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో ఒక చిన్నారిపై జరిగిన అఘాయిత్యం కేసు 20 రోజులలోనే చర్యలు తీసుకున్నామని చెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లుగా ఆర్థిక కేసులు ఎదుర్కొంటూ జగన్ జైలు బయటనే ఉన్నాడని, కోడి కత్తి కేసు, వైయస్ వివేకానంద రెడ్డి కేసులో ఉన్న ముద్దా యికి ఎందుకు శిక్ష పడటం లేదని నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 60 కిలోల గంజాయి స్వాధీనం

**ఏలూరు,మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):** ఉంగుటూరు మండలం ఆత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితోపాటు అరవై కేజీల గంజాయి, ఎర్టిగా మారుతి కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో ఎస్పీ ఆర్ గంగాధర్ మీడియాతో మాట్లాడుతూ..అందిన సమాచారం మేరకు పొట్టిపాడు టోల్ గేట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఈనెల 20వ తారీఖున ఎస్సై సురేష్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు.. అనంతరం ఉంగుటూరు తాసిల్దార్ సమక్షంలో పూర్తి తనిఖీలు నిర్వహించి కారులో మూడు బస్తాల గంజాయి బ్యాగులు ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్నారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శివారు సివిడి మామిడికి చెందిన వ్యక్తి వద్ద నుండి గంజాయి తరలిస్తున్నారు.. గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసాం.. అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి కర్ణాటక రాష్ట్రం తరలిస్తుండగా మార్గ మధ్యలో పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నాం.. 60 కేజీల గంజాయిని, ఎర్టిగా మారుతి కారును పట్టుబడ్డ ముగ్గురు నిందితులను కోర్టులో హాజరు పర్చనున్నట్లు తెలిపారు.



# ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టిడిపి

(మొదటి పేజీ తరువాయి)

'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. నా చుట్టూ తిరిగితే పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీలో కార్యకర్తలే ఫస్ట్.. తర్వాతే నాయకులన్నారు. మంచికి మంచిగా ఉంటా.. లేదంటే తాట తీస్తానని హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా శిక్షించాల్సిందే అని అన్నారు. పార్టీలో కొత్తవాళ్లు, పాతవాళ్లు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే పార్టీకి ఓటమి ఉండదన్నారు. కార్యకర్తల్లో జోష్ తగ్గినప్పుడే ఇతర పార్టీలకు కొమ్ములొస్తాయన్నారు. తన జీవితంలో ఓటమిని అంగీకరించనని.. ఏపీని అభివృద్ధి చేసి నెంబర్ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీపై సీఎం కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి - బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలి.. ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. జనాభా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా కనాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. డీపీని లేకుండా చేయాలని చాలా మంది చూశారని.. టీడీపీని నాశనం చేయాలనుకున్నవారు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని తెలిపారు.తెలుగువారు ఉన్నంత రకు టీడీపీ ఉంటుందని వెల్లడించారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీ-డీపీ అని అన్నారు. అన్ని వర్గాలకు టీ-డీపీ న్యాయం చేస్తుందని చెప్పారు. బీసీలంటే సమాజానికి వెన్నెముక అని గుర్తించిన పార్టీ టీ-డీపీ అని.. పదవుల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన పార్టీ టీ-డీపీ అని.. చరిత్రలో టీ-డీపీ నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు వస్తాయని అన్నారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారని మండిపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఆలోచించామని.. రాష్ట్రం కోసం జనసేన, బీజేపీతో జతకట్టామని తెలిపారు. 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో అద్భుత విజయం సాధించామని.. నాడు టీ-డీపీ చేసిన పనులతో ఇప్పుడు తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ- విప్లవాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే అని చెప్పుకొచ్చారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. 43వ ఆవిర్భావ వేడుకల్లో పలువురు మంత్రులు, పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ క్రమంలో మంగళగిరి పార్టీ కార్యాలయంలో పండగవాతావరణం నెలకొంది.

# ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా...

(మొదటి పేజీ తరువాయి)

పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచిం చాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూ డదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకయ్యనాయుడు అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత, సవాళ్ళు, ప్రభావం పై విజయవాడలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ న్యాయమూర్తి బి.శివశంకరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతు.. ఒక రాష్ట్రం అడ్డు అదుపు లేకుండా అప్పు తెస్తే తరువాత ప్రభుత్వాలు ఏమైపోవాలి.. అధికారంలోకి రాకముందు, వాగ్దానాల సమయంలో తెలీదు.. అధికారంలోకి వచ్చాక మొదటి తారీఖు జీతాలు ఇవ్వడానికి కుదరదు.. ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులు ఉండాలి.. చదువు, వైద్యం మాత్రమే ఉచితం కావాలి.. అనవసరపు ఉచితాలు ఇస్తూ పోతే విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వలేం చేపను పట్టుకోవడ నేర్పించు.. తెచ్చి నోట్లో పెట్టొద్దని వెంకయ్య నాయుడు సూచించారు. రాజకీయాలు విరమించి ప్రజాజీవనంలో మాత్రమే పాల్గొంటున్నా.. రాజ్యాంగంలో ఉన్నత పదవి నుంచి వచ్చాక రాజకీయాలు మాట్లాడకూడదు.. పదవీ విరమణ చేసాను కానీ పెదవి విరమణ చేయలేదని స్పష్టం చేశారు. రాజకీయంగా కనిపించని రాజకీయ అంశాలు మాట్లాడతాను.. ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై అర్థవంతమైన చర్చ జరగాలి.. వ్యతిరేకించే వారు వ్యతిరేకించినా.. ప్రజలు అంటే దేశం ఒక నిర్ణయానికి రావాలి.. పార్లమెంటు ఉభయసభలకు, అసెంబ్లీల సభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అన్నారు. 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి.. ఆ తరువాత 1967 వరకూ ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగాయి.. అప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు కాదంటున్నారో వారే చెప్పాలని అన్నారు. ఏకకాలం ఎన్నికలు కొత్త ఏమీ కాదు.. ఈ ఎన్నికలు ఒకేసారి జరిగితే కేంద్రానికి లాభం ఉంటుందనే దానిలో పస ఎంతుందో వాళ్ళే చెప్పాలి.. స్థానిక పరిపాలన, జాతీయ పరిపాలన ఎవరు చేయగలరో అందరూ గమనిస్తున్నారు.. జమిలీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రాంతీయ పార్టీలకు ఉపయోగం లేదనే వాదనలో పస లేదని కూడా అన్నారు.. ఒకేసారి ఎన్నికలు జరిగినపుడు అత్యధిక ఓటు శాతం నమోదైంది.. ఇందిరాగాంధీ తనకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడంతో ఎన్నికల సమయాలలో మార్పులొచ్చాయని గుర్తు చేశారు. 1982 లో ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు.. రామారావు లాంటి గట్టి నాయకుడు ఉండటంతో 1982లో టిడిపి గెలిచిందన్నారు. మాజీ న్యాయమూర్తి శివశంకరరావు మాట్లాడుతూ.. ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు వస్తే పెద్ద ఇబ్బంది లేదు.. పదే పదే మధ్యలో ఎన్నికలు వస్తే.. ఎన్నికల కోడ్ ద్వారా చాలా పనులు ఆగిపోతాయి.. చాలామంది సెక్యులర్ భావాలంటూ సమాంతర ఎన్నికలు వద్దంటారు.. ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరగడం సహజమే.. సమాంతర ఎన్నికల వలన ఆర్థికంగా ఇబ్బందులు ఉండవు.. అడపా దడపా ఎన్నికలు జరిగితే ఎన్నికల కోడ్ పేరిట ఇబ్బందులు వస్తాయి.. సమాంతర ఎన్నికలను అందరూ స్వాగతించాలని అన్నారు.

# టిడిపి ఆవిర్భావం రోజు చంద్రబాబు ఎక్కడ..?

(మొదటి పేజీ తరువాయి)

అని చెప్పారు.. ఆయన చెప్పిన చరిత్ర మామూలు చరిత్ర కాదు.. టీడీపీ ఆవిర్భవించిన రోజు చంద్రబాబు కాంగ్రెస్ జెండా మోస్తున్నారు.. ఇందిరాగాంధీ ఆజ్ఞాపిస్తే ఆయన మామ చంద్రబాబు మీదే పోటీ చేస్తా అన్నాడు.. ఎన్టీఆర్ పెట్టిన టీడీపీ జెండా పక్కన భారతదేశంలో ఉన్న అన్నీ పార్టీల జెండాలు పెట్టారు.. అధికారంలో లేనప్పుడు సూపర్ సిక్స్ అన్నారు.. వచ్చాక చేయలేమంటున్నారు.. చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలకు పెట్టింది పేరు.. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు వణికిపోయిన లోకేష్.. నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు తాను చేసిన గుర్తుంచుకునే పని చెప్పగల రా.. వైఎస్ఆర్ మీ కన్నా తక్కువకాలం చేసినా ఆయన పేరు చెబితే అనేక కార్యక్రమాలు గుర్తుకు వస్తాయి.. చంద్రబాబు పేరు చెబితే వెన్నుపోటు తప్ప ఏమీ గుర్తు రాదు.. ఈ పార్టీ కాదు ఇంకొక పార్టీ వీటిని తోసేస్తాడు.. రెండెకరాల చంద్రబాబు రెండువేల కోట్లకు పడగలెత్తాడు..చంద్రబాబు కుమారుడు కాబట్టే లోకేష్ మంత్రి అయ్యాడు.. కాంట్రాక్టర్ల కోసం చంద్రబాబు పోలవరాన్ని తాకట్టు పెట్టారు.. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు పీ4 అంటున్నారు.. అమరావతిని కూడా పరిపూర్ణం చేసే శక్తి చంద్రబాబుకు లేదు.. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా ఇంకా మా ప్రభుత్వం మీదే నిందలు వేస్తారు.. దోచుకోవటం.. దాచుకోవటం తప్ప చంద్రబాబుకు ఏమీ తెలియదు.. ఓటుకు నోటులో టక్కున దొరికిపోయిన చంద్రబాబు.. ఏపీలో ఎన్నికలకు ఇంత ఖర్చు అవుతుంది అంటే అది చంద్రబాబు పుణ్యమే.. ఎక్కడి వెళ్ళినా రెడ్ బుక్ చర్చ జరుగుతుంది అని వ్యంగ్యం చేస్తున్న లోకేష్.. స్కిల్ స్కాం కేసులో చంద్రబాబు జైలుకు వెళ్లిన సమయంలో మీరు ఎన్ని పాట్లు పడ్డారు.. ఎన్నో ఆరోపణలు చేసి వణికిపోయారు.. అంత అహం పనికి రాదు రాజా.. అందరి బుక్ లో నీ పేరే రాస్తున్నారు పసి రాజా.. టీడీపీకి పని చేసిన మాకు పనులు చేయాలని మీ చుట్టూ తిరుగుతున్నారు.. కోర్టులు ఏ విధంగా స్పందిస్తున్నారో చూడాలి.. మీ రెడ్ బుక్ రాజ్యాంగం చూసి భయపడే వాళ్ళు లేరు.. టీ-డీపీని కబ్జా చేసి మాట్లాడుతున్నారు.. అవకాశవాద రాజకీయాలతో నడుస్తున్న పచ్చ పార్టీ.. సింగిల్ గా వస్తే మీరు ఏమీ చేయలేరు అని' అంబటి రాంబాబు వెల్లడించారు.

# ఎపిలో మండుతున్న ఎండలు

**● పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం**

**అమరావతి,మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):** ఎపిలో ఎండలు మండుతున్నాయి. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 35 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని, 223 మండలాల్లో ఓ మోస్తరు వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే ఎండల తీవ్రత పెరిగింది. శ్రీకాకుళం జిల్లా -6, విజయనగరం-9, పార్వతీపురంమన్యం -12, అల్లూరి సీతారామరాజు-3, కాకినాడ-3, తూర్పుగోదావరి-2 మండలాల్లో తీవ్రవడగాలులు (35) ప్రభావం చూపే అవకాశం ఉంది.ఆదివారం 85 మండలాల్లో వడగాలులు వీచేందుకు అవకాశం ఉందని ఎపి విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 15 మండలాల్లో తీవ్ర వడగాలులు, 90 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. శుక్రవారం ప్రకాశం జిల్లా తాటిచెర్ల, వైఎస్సార్ జిల్లా కమలాపురంలో అత్యధికంగా 42.6 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాల జిల్లా ఆలమూరులో 42.5 డిగ్రీలు, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 42.2 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా రావికమతంలో 42.1 డిగ్రీలు, అన్నమయ్య జిల్లా వతలూరులో 42 డిగ్రీలు, అనంతపురం జిల్లా గుంతకల్లు, పల్నాడు జిల్లా నడిగడ్డలో 41.9 డిగ్రీలు, విజయనగరం జిల్లా నెలివాడలో 41.8 డిగ్రీలు, నెల్లూరు జిల్లా నెల్లూరుపాలెంలో 41.5 డిగ్రీలు, చిత్తూరు జిల్లా నగరి, కర్నూలు జిల్లా ఉలిందకొండలో 41.1 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే నిన్న 181 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు మోత మోగించాయి.




# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన టిడిపి

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తులే ప్రస్తుతం చరిత్రలో అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టంచేశారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ రథసారథులని... వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఒక ప్రాంతీయ పార్టీగా ఎన్నో విజయాలు సాధించి.. జాతీయ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించిందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు వ్యాఖ్యానించారు. తెలుగువారికి జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. ఒక ప్రాంతీయ పార్టీలో కోటిమంది సభ్యత్వాలు తీసుకోవడం సామాన్యమైన విషయం కాదన్నారు. కార్యకర్తలకు కేవలం టీడీపీ పార్టీలో మాత్రమే గుర్తింపు లభిస్తుందని తెలిపారు.రాబోయే కాలంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి కష్టపడి పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని... దానికోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# మయన్మార్‌లో వరుస భూకంపాలు

**● భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు ● వేయి దాటిన మృతుల సంఖ్య ● ముమ్మరంగా సహాయక చర్యలు ● భారత్ సాయం అందచేత...ఆపరేషన్ బ్రహ్మగా నామకరణం**



**న్యూఢిల్లీ,మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):** మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600 మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది.భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలె లో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరే షన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు-, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు-అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.

# ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**కర్నూలు ప్రతినిధి మార్చి 29 రిపబ్లిక్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నంద్యాల ఎంపీ శ్రీమతి బైరెడ్డి శబరమ్మ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా నారా లోకేష్ యువసేన ఫౌండేషన్ అధ్యక్షులు కురువ కళ్ళే శివ నారాయణ ఆధ్వర్యంలో బళ్లారి చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 1982 మార్చి 29 స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని... స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూర్ నాయకులు చిన్న సుంకన్న, RVS వ్యవస్థాపకులు సీమ కృష్ణ, 57 ఎస్సి ఉప కులాల జాతీయ ఉపాధ్యక్షులు సిజి శివయ్య, బైరెడ్డి శబరమ్మ అభిమానులు మిట్ట కందల కిరణ్, భూపనపాడు నాగ శంకర్, మధు,రాజేష్, పెద్దపాడు,మద్దిలేటి, మరియు శివ నారాయణ మిత్ర బృందము మొదలైన వారు పాల్గొని ఈ కార్యక్రమానిఘనవిజయంగా నిర్వహించడం జరిగినది.

### ఈనెల 31 వ తేదీ సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"

## పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ప్రతినిధి మార్చి 29 :(రిపబ్లిక్ న్యూస్)** ఈ నెల 31 వ తేదీన రంజాన్ (ప్రభుత్వ సెలవు దినం) పండుగ సందర్భంగా జిల్లాలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం రద్దు అయిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయ ప్రయాసలతో జిల్లా కేంద్రానికి రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.




## అమావాస్య పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ భయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు,అన్నదానం...

### దాసరి మోహన్,ఆలయ కమిటీ చైర్మన్..





**,కల్లూరు : ప్రతినిధి మార్చి 29(రిపబ్లిక్ న్యూస్):** కల్లూరు అర్బన్ పరిధి,32వ వార్డ్,ముజఫర్ నగర్,శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో అమావాస్య పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు,అన్నదానం కార్యక్రమం చేపట్టినట్లు ఆలయ కమిటీ చైర్మన్ దాసరి మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాసరి మోహన్ మాట్లాడుతూ కమిటీ బృందం వడ్డె ఆంజనేయులు,వి.విజయ్ కుమార్, వి.చంద్ర,వి.నరసింహులు,వి.కృష్ణ, టి.నాగిరెడ్డిలతోకలిసి ఆలయంలో దాతల సహకారంతో ప్రతి నెల అమావాస్య, హనుమాన్ జయంతి, శ్రీరామనవమి పర్వదినాలలో ప్రత్యేక పూజలు,అన్నదానం కార్యక్రమం జరుపుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఈ అమావాస్య నందు ఆలయం పూజారి విరుపాక్షయ్య ప్రత్యేక పూజల తరువాత వీర గోత్రం,శంకరప్ప, హైమావతి వారి కుటుంబ సభ్యులు రాజశేఖర్,సరిత, నాగేంద్ర,చాముండేశ్వరి, తేజేశ్వర్,రామసాయి,భువనేశ్వర్ లు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. అనంతరం దాతలు శంకరప్ప,హైమావతి దంపతులను ఆలయ కమిటీ బృందం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఆలయంలో జరుపుతున్న ప్రతి కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలు,ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే సాయంత్రం భజన భక్త బృందం భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ భజన భక్తబృందం,భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

**పాములపాడు మార్చి 29 రిపబ్లిక్ న్యూస్:-** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, మాద్ర.శివానంద రెడ్డి, నందికొట్కూరు శాషనసభ్యులు గిత్త.జయసూర్య ఆదేశాల మేరకు పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. వేంపెంట గ్రామ టిడిపి నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, మాజీ సర్పంచ్ జంబి.రత్నమ్మ, ఎస్.ఆది రెడ్డి, లెనిన్ బాబు, కంభం.మోహన్ గౌడ్, బాలస్వామి, నెమలి రమణారెడ్డి, గంటా.రమేష్, వై.దానమయ్య, మల్లికార్జున నాయుడు, డి.జనార్దన్ నాయక్, ఇశ్రాయేలు, అర్జున్, కిరణ్, అరుణ్ కుమార్, భూషణం, కృష్ణ, సుబ్బరాయుడు, గంట.మధు సుధాకర్, శ్రీనివాసులు, నాగరాజు, రంగన్న, చాకలి వెంకటసుబ్బయ్య, నాయక్, ఏసేపు, శంకర్, రాములు, విక్రమ్ గౌడ్, దర్గయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, శివ, రామసుబ్బయ్య, చంద్రశేఖర్ గౌడ్, నెమలి ఆచారి, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మీరావలి, సోమని, నాయకులు అబ్రహం, హరికృష్ణ, నాయక్, నులక నాగరాజు, తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ప్రతినిధి మార్చి 29: (రిపబ్లిక్ న్యూస్)** జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు...తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా, అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం గడిపిన ముస్లిం సోదర సోదరీమణులందరికీ జిల్లా కలెక్టర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు..క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరింప చేసిన రంజాన్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు..అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని కలెక్టర్ పేర్కొన్నారు..




## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిను మంత్రి టీజీ భరత్

కర్నూలు, ప్రతినిధి మార్చి 29: (రిపబ్లిక్ న్యూస్) రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు..తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి రాష్ట్ర, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.. ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలన్నారు. కొత్త సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని మంత్రి ఆకాంక్షించారు...అలాగే మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ పండుగ అని, సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరుల కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని, ముస్లిం సోదర, సోదరమణులందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని మంత్రి పేర్కొన్నారు..



## సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) .. రద్దు

### జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు ప్రతినిధి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)** మార్చి సోమవారం 31 వ తేదీన రంజాన్ (ప్రభుత్వ సెలవు దినం) పండుగ అయినందున" ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ గారి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




**కర్నూలు ప్రతినిధి మార్చి 29(రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరీ, సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని జిల్లాఎస్పీ పేర్కొన్నారు.

## నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర బస్సుల కోసంవెయిట్ చేసే స్థలాల దగ్గర చలువ పందిర్లను ఏర్పాటు చేయాలి: సిపిఐ.

**కర్నూలు ప్రతినిధి మార్చి 29(రిపబ్లిక్ న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగినది కమిషనర్ కలిసిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు అన్వర్ గిడ్డమ్మ బీసన్న నల్లన్న కుమారుశాఖ కార్యదర్శి రామాంజనేయులు కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు ఈ సందర్భంగా కమిషనర్ గారితో



మాట్లాడుతూ కర్నూలు నగరంలోని కొత్త బస్టాండు రాజ్ విహార్ సెంటర్ కలెక్టర్ ఆఫీస్ ధర్నా గేటు దగ్గర చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని ఏప్రిల్ మే నెలలో పెట్టాల్సినటువంటి ఎండలు మార్చి నెలలోనే మొదలు అవడంతో ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర బస్సుల కోసం వెయిట్ చేసే స్థలాల దగ్గర ప్రయాణికులు నగరంలోని ప్రజలు టూ వీలర్ వాహనదారులు నిలబడాలంటే ఎండ తీవ్రత ఎక్కువ గా ఉండడంతో ఎండకు చాలా ఇబ్బందులు పడుతున్నారని అవునా నగరపాలక సంస్థ నగరంలోని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని కోరగా కమిషనర్ స్పందిస్తూ వీలైనంత తొందరగా ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర బస్సుల కోసం వెయిట్ చేసే స్థలాల దగ్గర చలువ పందిర్లలను ఏర్పాటు చేస్తామని సిపిఐ నాయకులకు హామీ ఇవ్వడం జరిగినది

# వడదెబ్బ నివారణ చర్యలు

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి . శాంతికళ

**కర్నూలు ప్రతినిధి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)**

వడ దెబ్బ హీట్ నివారణ చర్యల గురించి ఒక ప్రకటనలో తెలియచేస్తూ ప్రస్తుత కాలంలో రోజురోజుకు వాతావరణం లో మార్పులతో ఉష్ణోగ్రతలలో పెరుగుదలవల్ల ప్రజలు వడదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉన్నందున కాబట్టి ప్రజలు క్రింద తెలిపిన సూచనలు పాటించాలని వారు పిలుపునిచ్చారు.

### వడ దెబ్బ లక్షణాలు :-

తలనొప్పి, తల తిరగటం, నీరసం, నాలుక ఎండిపోవడం , తీవ్రమైన జ్వరం మత్తు నిద్ర మరియు కలవరింతలు, ఫిట్స్ లేదా పూర్తి అపస్మారక స్థితి.

**ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :-**

– తెలుపు రంగుగల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలి.

తలకు టోపి పెట్టుకోవాలి లేదా రుమాలు కట్టుకోవాలి.

ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ ( ORS ) కలిపిన నీటిని త్రాగవచ్చును.

వడదెబ్బకు గురి అయిన వారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలి.

వడదెబ్బకు గురి అయిన వారిని తడిగుడ్డతో శరీరం అంతా తుడువవలెను.

వడదెబ్బకు గురి అయినవారు సాధారణ స్థితికి రానిచో వారిని శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను.

మంచినీరు వీలైనన్ని సార్లు త్రాగాలి.

ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాసు మంచి నీరు త్రాగాలి.

ఎండలో నుంచి వచ్చిన వెంటనే నిమ్మరసముగాని, కొబ్బరి నీరు లేదా నీరు త్రాగాలి.

తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తలతిరుగుట మొదలైన అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గరలో వున్న డాక్టరు గారిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవాలి .

**ఎండ తీవ్రంగా ఉన్నపుడు చేయకూడనివి :-**

సూర్య కిరణాలకు, వేడి గాలికి గురి కాకుడదు, వేడిగా ఉన్న సూర్యకాంతిలో గొడుగు లేకుండా తిరగరాదు.

వేసవికాలంలో నలుపురంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదు.

తలకు టోపీ లేక రుమాలు లేకుండా సూర్యకాంతిలో తిరగరాదు.

వడదెబ్బకు గురి అయిన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవరాదు.

దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చుటలో ఏమాత్రం ఆలస్యం చేయరాదు.




మధ్యాహ్నం తరువాత (అనగా ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య కాలంలో) ఆరుబయట ఎక్కువ శారీరిక శ్రమతో కూడిన పని చేయరాదు.

ఎండలో బయట నుంచి వచ్చిన వెంటనే తీపి పదార్థములు మరియు తేనె తీసుకొన కూడదు.

శీతలపానీయములు మరియు మంచు ముక్కలు వంటివి తీసుకొంటే గొంతుకు సంబంధించిన అనారోగ్యసమస్యలు ఏర్పడుతాయి . తదుపరి వారు మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నారులు , గర్భిణీ స్త్రీలు , భాలింతలు మరియు వృద్ధులు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్త వహించాలని వారు పిలుపునిచ్చారు. %ూ=ూ% పాకెట్లు సచివాలయాలు, హెల్త్ అండ్ వేల్నేస్ సెంటర్స్ , అంగన్వాడి కేంద్రాలలో , పట్టణ / ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో , ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా లబించునని , ఒక వేళ వడ దెబ్బ లక్షణాలు ఉన్నట్లైతే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకువెల్లి చికిత్స అందునట్లు చూడాలని వారు తెలిపారు.

# స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కర్నూల్ కి సంబంధించిన ఉద్యోగ ఖాళీ ల భర్తీ




**కర్నూలు ప్రతినిధి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)**
స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, కర్నూల్ కి సంబంధించిన ఉద్యోగ ఖాళీలను బర్తి చేయుటకు 29.01.2024 నోటిఫికేషన్ కి సంబంచి మొత్తం 13 క్యాడర్లలో అత్యవసర సేవలకి 4 క్యాడర్లకు సంబందిచిన (1. Medical Physicist 2. OT Assistant 3. Anaesthesia Techinician 4. General Duty Attender) అభ్యర్థుల ఫిర్యాదుల పరిష్కార పూర్తి ప్రోఫోర్మాస్ ను కర్నూల్ వెబ్సైట్ %https://kurnool.ap.gov.in : https://kurnoolmedicalcollege.ac.in అప్లోడ్ చేయడమైనది.కావున ఫిర్యాదుల పెట్టుకున్న అభ్యర్థులు పైన కనబరిచిన వెబ్సైట్లలో చూసుకోగలరు.

# రుద్రవరం గ్రామంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాములపాడు మార్చి 29 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జీ మాంద్ర.శివానంద రెడ్డి మరియు నందికొట్కూరు నియోజకవర్గ శాసన సభ్యులు గిత్త.జయసూర్య ల ఆదేశాల మేరకు పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు రాచపూడి.సురేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ, గ్రామ నాయకులతో, కార్యకర్తలతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ ఎంపిటిసి-రాచపూడి.అరుణ పాల్గొని, గ్రామ నాయకులు మధుసూదన్ రెడ్డి, దస్తగిరి, కరీంబాష, చిన్న వెంకటసుబ్బయ్య, నాగశేషులు లతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జంబులయ్య గౌడ్, మద్దిలేటి,ఖాసింవలి,చిన్న ఆంజనేయులు, కాసిం, శాలు,మౌలాలి, అల్లా బకాశ్,చాంద్ బాషా, ఉస్మాన్, ఇమ్రాన్, జాకీర్,అక్బర్, వెంకట సుబ్బయ్య, మహమ్మద్ ,మాబాష,నబి, నగేష్, దేవ సహాయం, నాగరత్నం, సుధాకర్,రామచంద్రుడు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి -మీ ప్రాణాలు కాపాడుకోండి

## :-ఎస్.అల్లబకాష్(పాములపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్)



**పాములపాడు మార్చి 29 రిపబ్లిక్ న్యూస్:-** కర్నూలు రేంజ్ డీఐజీ ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ), ఆత్మకూరు డిఎస్పి, ఆత్మకూరు రూలర్ సీఐ ల సూచనలతో పాములపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్- ఎస్.అల్లబకాష్, కానిస్టేబుల్- ఎ.ఖాజా ల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్- ఎస్.అల్లబకాష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించుటకుగాను ఈదినము అనగా 29.03.2025 వ తేదీ పాములపాడు బస్టాండ్ సెంటర్ నందు స్థానిక ఆటో డ్రైవర్లతోను, స్థానిక ప్రజలతోను హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, హెల్మెట్ ధరంచనిచో వచ్చే ప్రమాదములు,ఆటోలలో ప్యాసెంజర్స్ ఓవర్ లోడ్ గా ఎక్కించుకొనుట వలన కలుగు ప్రమాదములు, డ్రైవింగ్ లైసెన్స్, వాహనము యొక్క ఆర్సి,ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యత మరియు డయల్ యువర్ 100 కాల్ యొక్క ప్రాధాన్యత, తదితర అ%శీ%శములపై ప్రజలకు అవగాహన కల్పించడమైనది. పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు శ్రీశైలం నందు ఉగాది బందోబస్త్ విధులలో వున్నందున ఈ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమమును పాములపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్- ఎస్.అల్లబకాష్ మరియు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్- ఎ.ఖాజా అధర్వములో నిర్వహించడం జరిగింది.

# చంద్రబాబు నుంచి మోదీ వరకు అంతా 'ఘిబ్లీ'ఫైడ్...



చాట్ జీపీటీతో సంచలనం సృష్టించిన ఓపెన్ ఏఐ సరికొత్త ఫీచర్ తో టెక్ రంగంలో సందడి చేస్తోంది. రాజకీయ నేతలు సైతం ఈ ట్రెండ్ ను ఫాలో అవుతున్నారు. ఘిబ్లీ శైలి చిత్రాలను సృష్టించే సామర్థ్యంతో కూడిన %ఌ-4శీ% అనే టూల్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. అయితే, అధిక డిమాండ్ కారణంగా ఈ ఫీచర్ ప్రస్తుతం సబ్స్క్రిప్షన్ రుసుం చెల్లించిన వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ నేపథ్యంలో, ఉచితంగా కూడా ఘిబ్లీ స్టయిల్ ఇమేజ్ లను రూపొందించడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయి.

జెమిని, గ్రోక్ %ూ×% మోడల్స్ వంటి ఉచిత టూల్స్ లేదా ప్రీమియం %ూ×% ప్లాట్‌ఫారమ్‌లపై ఉచిత ట్రయల్స్‌ను ఉపయోగించి మీ స్వంత ఘిబ్లీ-శైలి చిత్రాలను రూపొందించుకోవచ్చు. చాట్ జీపీటీ రూపకర్త ఓపెన్ఏఐ యొక్క తాజా %ఌ-4శీ% అప్‌డేట్‌తో, స్టూడియో ఘిబ్లీ శైలి చిత్రాల ట్రెండ్ వైరల్ అవుతోంది. మార్చి 25న విడుదలైన ఈ ఫీచర్ ప్రస్తుతం చాట్ జీపీటీ ప్లస్, ప్రో, టీమ్ మరియు సెలెక్ట్ సబ్‌స్క్రిప్షన్ స్థాయిలకు మాత్రమే పరిమితం చేయబడింది. ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ తెలిపిన ప్రకారం, అధిక డిమాండ్ కారణంగా ఉచిత వినియోగదారులకు ఈ ఫీచర్ విడుదల ఆలస్యవుతోంది. అయితే, పలు టెక్ ప్లాట్ ఫాంలు ఘిబ్లీ ఫీచర్ ను ఉచితంగా అందిస్తున్నాయి.జెమిని లేదా గ్రోక్ వంటి %ూ×% మోడల్స్ స్టూడియో ఘిబ్లీ శైలి విజువల్స్‌ను సృష్టించగలవు. వివిధ ప్రాంప్ట్‌లను ఉపయోగించి మనకు కావాల్సిన ఘిబ్లీ స్టయిల్ ఇమేజ్ లను పొందవచ్చు. అయితే అల్గారిథమ్‌లలోని వ్యత్యాసాల కారణంగా ఈ ఘిబ్లీ ఇమేజ్ లు చాట్ జీపీటీ %ఌ-4శీ% క్రియేషన్స్‌కు భిన్నంగా ఉండవచ్చు. చాట్ జీపీటీ చిత్రాలు ఫోటోరియలిస్టిక్ నైపుణ్యంతో ఉండగా... జెమిని, గ్రోక్ లేదా ట్రయల్-బేస్డ్ ప్లాట్‌ఫాంల ద్వారా రూపొందించే ఘిబ్లీ ఇమేజ్ లు కాస్త భిన్నంగా ఉంటాయి.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు











**కర్నూలు ప్రతినిధి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమమునకు జిల్లా పార్టీ నాయకులు కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు శ గౌరు చరితా రెడ్డి, కొడుమూరు నియోజకవర్గం శాసనసభ్యులు , బొగ్గుల దస్తగిరి, యం.యల్.సి బి.టి.నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజి మంత్రివర్యులు కె.ఇ.ప్రభాకర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర డైరెక్టర్లు షేక్ ముంతాజ్, నంద్యాల నాగేంద్ర, ధరూర్ జేంస్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, పోతురాజు రవికుమార్, శ్రీయుతులు కె.వి.సుబ్బా రెడ్డి, పద్మలత రెడ్డి, కె.ఇ.జగదీష్, దాశెట్టి శ్రీనివాసులు, శ్రీనివాస్ భట్, నరసిమ్హులు, నంధి మధు, బషీర్, చంద్రకాంత్, సత్రం రామక్రిష్ణుడు, మల్లెల పుల్లా రెడ్డి, పేరపోగు చిన్న మారెన్న, బాబు రావు, రామాంజనేయులు, పేరపొగు రాజు, పౌల్ రాజ్, కార్యకర్తలు మరియు అభిమానులతో అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని పూర్తి విజయవంతం చెయడమైనది.

కార్యక్రమంలో భాగంగా యన్.టి.ఆర్ సర్కిల్ నందు పార్టీ వ్యవస్థాపకులు కీ,శే,, శ్రీ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, అనంతరం జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణ యందు నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాల వేసి తెలుగుదేశంపార్టీ 43వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధర్భంగా కేక్ కట్ చేయడమైనది. నియోజకవర్గముల వారీగా ఎంపిక చేయబడిన పార్టీ సీనియర్ నాయకులకు (1) పి.హనుమంతరావు చౌదరి (కర్నూలు), (2) కురువ పెద్ద అమీన్ (పాణ్యం), (3) మర్రి శ్రీ రాములు (పత్తికొండ), (4) జి.క్రిష్ణయ్య యాదవ్ (కోడుమూరు), (5) యస్.ఖాసిం వలి (ఎమ్మిగనూరు), (6) ముత్తు రెడ్డి (మంత్రాలయం), (7) యస్.మారుతి రావు (ఆదోని), (8) నగరడోన కిష్టప్ప (ఆలూరు) శాలువా వేసి సత్కరించడం జరిగింది.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఓల్డ్ లెక్చరర్ హాల్ లో నిర్వహించిన జూనోటిక్ వ్యాధులపై అవగాహన






**కర్నూలు ప్రతినిధి మార్చి 29(రిపబ్లిక్ న్యూస్)**
వన్ హెల్త్ ప్రోగ్రామ్ ఫర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ జూనోసెస్ (NOHP-PCZ) జూనోటిక్ వ్యాధులపై సీఎంఈ కార్యక్రమం ద్వారా ప్రజలు మరియు పర్యావరణం మధ్య సంబంధం గురించి అవగాహన కల్పిస్తారు, జూనోటిక్ వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటారు హెల్త్" అనేది ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణం మధ్య సంబంధం గురించి అవగాహన కల్పిస్తూ, ఈ మూడు అంశాలను సమగ్రంగా పరిగణించి, ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ఒక సమగ్రమైన విధానం అవసరమని డాక్టర్ రేణుక దేవి అన్నారు. జూనోటిక్ వ్యాధులు మరియు ఇతర ఆరోగ్య సమస్యలను సీఎంఈ ప్రోగ్రాం ద్వారా సమర్థవంతంగా నివారించవచ్చు మరియు నియంత్రించవచ్చు అని అన్నారు.జూనోటిక్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వ్యాధులు ఎలా సంక్రమిస్తాయో వివరించడం జరిగింది అని అన్నారు. జూనోటిక్ వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు ఎలా తీసుకోవాలో అంశంపై డాక్టర్ రేణుకా దేవి, డాక్టర్ నాగ జ్యోతి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కుసుమ, డాక్టర్ అరుణ మరియు డాక్టర్ హరిత జూనోసిస్‌పై వివిధ అంశాలను వారు వివరించారు.ఈ కార్యక్రమానికి మైక్రోబయాలజీ విభాగపు HOD, డా..రేణుకా దేవి, మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డా.నాగ జ్యోతి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కుసుమ, డాక్టర్ అరుణ, డాక్టర్ చక్రపాణి, మరియు వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల ఆద్వర్యంలో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిభందనలపై అవగాహన

**హెల్మెట్ ధరించండి..ప్రాణాలు కాపాడుకోండి**

**- అతివేగం అత్యంత ప్రమాదకరం**

**రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి**

**సురక్షితంగా గమ్యం చేరండి**




**నంద్యాల క్రైం, మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి శనివారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిభందనలపై పోలీసు అదికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనే ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలనలతో జిల్లా వ్యాప్తంగా అన్నీ పోలీసు స్టేషన్ ల పరిధిలలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. శనివారం నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆద్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ నందు విధ్యార్థులకు ట్రాఫిక్ నిబందనలు ఉన్న ఫ్లక్ కార్డులను ఇచ్చి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థి దశ నుండి వీటిపై అవగాహన కలిగి ఉండటం వలన రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చుననే సదుద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందిని వివరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ సలాం ఖాన్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి మంచి అలవాట్లు నేర్చుకొని వాటిని పాటించాలని, అదేవిధంగా ట్రాఫిక్, రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని,ఎట్టి పరిస్థితులలోనూ మైనర్ డ్రైవింగ్ చేయరాదని తెలియజేస్తూ మైనర్ డ్రైవింగ్ చేయడం వలన కలిగే నష్టాల గురించి వారికి తెలియజేయడంతో పాటు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధన మీరు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని తెలియజేశారు. మీ తల్లిదండ్రులు వాహనాలలో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వారికి తెలియజేయాలని సూచించారు. నంద్యాల ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య గాటు నంద్యాల పట్టణ కేంద్రంలోని సిటి బస్ స్టాండ్, ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలోని గడివేముల ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కల్పిచారు. ట్రాఫిక్ పోలీసు అదికారులు విధ్యార్థులకు,ఆటో డ్రైవర్లకు ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలి. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదు. నిబందనలకు వ్యతిరేకంగా వన్ వే లో రాంగ్ రూట్ ప్రయాణం చెయ్యరాదు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయడం, డ్రైవర్ కు ఇరు ప్రక్కన ప్రయాణికులను కూర్చోబెట్టుకుని ఆటో డ్రైవ్ చేయడం ప్రమాదకరం. మితిమీరిన వేగంతో వాహనాలు నడుపరాడు. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదు. వాహనాలకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చెయ్యాలి. రహదారి ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు అంగవైకల్యాలు సంభవిస్తున్నాయి కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేశారు.

# కష్టపడి పని చేసే వారిని వైయస్సార్సీపి పార్టీ గుర్తిస్తుంది

## ఎస్ వి మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు



**కర్నూలు ప్రతినిధి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)**
వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి మరియు ఉమ్మడి కర్నూల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మాజీ అధ్యక్షురాలు శ్రీ ఎస్వీ విజయ మనోహరి స్వగృహమునందు ఇటీవల స్టేట్ %ాజ% సెల్ సంయుక్త కార్యదర్శి గా నియమించబడ్డ రైల్వే ప్రసాద్ , ఎస్ వి స్వగృహం నందు ఎస్ వి దంపతుల ను ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఎస్ వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజా కంటక నిర్ణయాలు తీసుకుని ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నదిని భవిష్యత్తు వైఎస్ఆర్సిపి పార్టీ దేనిని, కార్యకర్తలు ఎవరు నిరుత్సాహపడకుండా ప్రజా సమస్యలను గుర్తించుకుని వాటి పరిష్కారం కొరకు అధికారులను కలవాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి వారికి అండగా నిలవాలని కోరారు కార్యకర్తలకు తాను అండగా ఉంటాను అని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త ను తాను గుర్తుంచుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మరియు ఎస్వీ యూత్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు జిల్లాలో చోటు లేదు

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

**ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కు పాదం**

**వారం రోజుల వ్యవధిలో 600 క్వింటళ్ల రాయితీ బియ్యం స్వాధీనం.**

**ఈరోజు ఇచ్చోడ కేంద్రం నందు 290 క్వింటళ్ల ప్రభుత్వ రాయితీ బియ్యం స్వాధీనం, ముగ్గురిపై కేసు నమోదు.**

**చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి, కేసులు నమోదు.**



**ఆదిలాబాద్ జిల్లా మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):-** ఇచ్చోడ కేంద్రం నందు 290 క్వింటళ్ల ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. జిల్లాలో వారం రోజుల పరిధిలో 600 క్వింటళ్ల రాయితీ బియ్యాన్ని చేసుకోగా అందులో 580 క్వింటల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం ఇచ్చోడా కేంద్రం నందు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, నిందితులపై తగు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఆసాంఘిక కార్యకలాపాలకు తావు లేదని, నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈరోజు ఇచ్చోడ ఎస్సై తిరుపతికి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇచ్చోడ కేంద్రం నందు బోధన్ నుండి ఆదిలాబాద్ వస్తున్న లారీని (TS O1 UC 7019) తనిఖీ చేయగా అందులో 290 క్వింటల ప్రభుత్వ రాయితీ బియ్యం లభించిందని తెలిపారు. డ్రైవర్ సిడం మోతిరామ్ s/o రాందాస్ జైనథ్ మండలం సంబంధించిన వ్యక్తి పై క్రైమ్ నెంబర్ 85/2025 తో %u/sec% 318(4) 112 బిఎన్ఎస్ మరియు %sec 7 of EC act, sec 17(c) of TSPDS% కంట్రోల్ ఆర్డర్ 2016 ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసు నందు మరియు సోమవారం స్వాధీనం చేసుకున్న 290 క్వింటాళ్ల రాయితీ బియ్యం కేసు నందు కీలకంగా ఉన్న ఇద్దరు వ్యక్తుల వివరాలు

1) వి వెంకటరాజు s/o సీతారామరాజు, సీతారామరాజు రైస్ మిల్ ఓనర్, ఆదర్శనగర్ ఆదిలాబాద్. ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని కొనుగోలు చేసే వ్యక్తి.

2) కైపు ప్రభాకర్ రెడ్డి s/o అంజిరెడ్డి, బోధన్. ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని సరఫరా చేసే వ్యక్తి. ముగ్గురిపై ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సోమవారం స్వాధీనం చేసుకున్న 290 క్వింటల రాయితీ బియ్యం తరలిస్తున్న వాహన డ్రైవర్ వివరాలు

మహమ్మద్ యూసఫ్ అహ్మద్ s/o ఖాలిక్, కైలాస్ నగర్ ఆదిలాబాద్. అక్రమ రవాణా మరియు ఆసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వీటిని అరికట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఇచ్చోడా పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, అవగాహన తప్పనిసరి.

**సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి.**

**వారం రోజుల వ్యవధిలో 15 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ.**

**ఎక్కువగా జరుగుతున్న ఫేక్ స్టాక్ మార్కెటింగ్, ఫేక్ జాబ్ ఆఫర్స్ మోసాలు**

**జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, ఏపీకే ఫైల్స్, స్టాక్ మార్కెటింగ్ లలో సైబర్ క్రైమ్**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**



**ఆదిలాబాద్ జిల్లా మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్):-** ఆధునిక సమాజంలో అమాయక ప్రజలను ఎలాగైనా మోసం చేసి డబ్బులు దోచేయాలని దురుద్దేశంతో వివిధ రకాలైన సైబర్ క్రైమ్ జరుగుతుందని దానిని అప్రమత్తత, అవగాహన ద్వారా అడ్డుకోవడం సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, లేదా **cybercrime.gov.in** అనే వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. ఎలాంటి నష్టాన్ని అయినా సైబర్ క్రైమ్ నందు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందులో మొబైల్ హ్యాకింగ్, జాబ్ ఫ్రాడ్, స్టాక్ మార్కెటింగ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, కస్టమర్ కేర్ ఫ్లాగ్, క్రెడిట్ కార్డ్ డెబిట్ కార్డ్ లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, సోషల్ మీడియా అకౌంట్ హ్యాకింగ్ ఫ్రాడ్ లాంటివి ప్రస్తుత సమాజంలో నిర్వహించబడుతున్నదని వాటిని అప్రమత్తత తోటే నివారించవచ్చని తెలిపారు. సైబర్ జరిగిన వెంటనే మొదటి గంటలోపే (గోల్డెన్ హవర్) ఫిర్యాదు చేసిన ద్వారా స్కామర్ యొక్క అకౌంట్ ను ఫ్రీజ్ చేసి డబ్బును రికవరీ చేయడం సులభతరం అవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. పట్టణంలోని ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏడు ఫిర్యాదులు రాగా, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో 1, రూరల్ లో రెండు, నేరడిగోండా, బేల, ఇంద్రవెల్లి, సిరికొండ, నార్నూర్, బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్లో ఒక్కొక్క ఫిర్యాదు వచ్చిందని తెలియజేశారు.

**ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ వారం లో జరిగిన కొన్ని సైబర్ నేరాల వివరాలు.**

1) ఆదిలాబాద్ పట్టణంలో ఒక వ్యక్తి టెలిగ్రామ్ ద్వారా మోసపూరిత వ్యక్తులు డబ్బులను ఇన్వెస్ట్మెంట్ చేయాలని మొదట్లో పదివేలకు 20,000 చొప్పున రెండు రోజులు ఇచ్చి, తర్వాత బోనస్ అంటూ 35000 కు ఐదు లక్షలు, అంచలంచలుగా 17 లక్షల రూపాయలను ఇచ్చి మోసపోవడం జరిగింది. బాధితుని ఫిర్యాదు మేరకు కొంత డబ్బును అకౌంట్ నందు ఫ్రీజ్ చేయడం జరిగింది.

2) అదిలాబాద్ పట్టణంలోని ఇద్దరు యువకులకు టెలిగ్రామ్ నందు ఉద్యోగ అవకాశాలు ఆన్లైన్ నందు కల్పిస్తామంటే వారి మాయ మాటలకు లోబడి తొలుత డబ్బులు కట్టాలంటూ వారి వద్ద నుండి దాదాపు 2 లక్షల రూపాయల వరకు నేరగాళ్లకు విడతలవారీగా అందజేయడం జరిగింది. ఇందులో బాధితుల ఫిర్యాదు మేరకు కొంత డబ్బును అకౌంట్లో నిలిపివేయడం జరిగింది.

3) ఒక బాధితునికి బ్యాంకు క్రెడిట్ కార్డు డ్యూ ఉందంటూ ఫోన్ చేసి, కట్టని యెడల బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ అవుతుందని తెలుపగా, వెంటనే ఒక వీడియో కాల్ లో మోసపూరితమైన పోలీసు అధికారి వచ్చి మీ అకౌంటు క్రెడిట్ కార్డును ముంబైలో వాడుతున్నారని అది మనీలాండరింగ్ స్కామ్ లో ఉందంటూ బెదిరించగా, బాధితుడు వెంటనే అప్రమత్తమై సైబర్ క్రైమ్ 1930 కి ఫిర్యాదు చేయడం జరిగింది.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించడం అందరి కర్తవ్యం..

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు.**







**కర్నూలు ప్రతినిధి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)** వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన చేయాలని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ పిలుపు నిచ్చారు .కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో ప్రజలకు రోడ్డు భద్రత , రహదారి నిబంధనల పై అవగాహన కల్పిస్తున్నారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని , వేసవి కాలంలో సెలవులు రానునుండడంతో మైనర్లు విచ్చలవిడిగా బైక్ లు నడపడం చేయకూడదని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఓవర్ స్పీడ్ చేయకూడదని, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకూడదని, డ్రంకెన్ డ్రైవ్ వంటి వాటి వలన రోడ్డు ప్రమాదాల బారిన పడకూడదని ముఖ్య పట్టణాలలో , రద్దీ ప్రాంతాలలో రోడ్డు భద్రత ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ...ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకొనికుటుంబాలను రక్షించుకోవాలన్నారు. బాధితులు ఎక్కువ శాతం హెల్మెట్ ధరించని వారేనన్నారు. ప్రజల్లో ముఖ్యంగా పిల్లలు, యువకుల తల్లిదండ్రులు కూడా సామాజిక బాధ్యత వహించాలన్నారు. ఒక ఇంటి యజమాని రహదారి ప్రమాదంలో మరణించినట్లయితే ఆ కుటుంబం ఆర్థికంగా చిన్నాభిన్నమై నానా అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా రహదారి నియమాల పై కనీస అవగాహన పెంచుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కావొద్దన్నారు. తీరు మారకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.ఇటీవల కాలంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువవుతోందని దీనికి ముఖ్య కారణం చాలా మంది మద్యం తాగి వాహనాలు నడపడం, మైనర్ల డ్రైవింగ్ తో ప్రమాదాల బారిన పడుతున్నారు. వేసవి సెలవులు రానునుండడంతో యువకులు , మైనర్లు బైక్లతో ర్యాష్ డ్రైవింగ్ చేయడం, రహదారులు ఖాళీగా ఉన్నయని వాయు వేగంతో వెళ్తుండడంతో ప్రమాదాలు జరుగుతాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు మానుకోవాలన్నారు. అవగాహన లేకుండా వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయన్నారు. దీని వల్ల ఇతరులు సైతం ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. మార్చి 22 వ తేది నుండి మార్చి 28 వరకు ఒక వారంలో పోలీసులు తీసుకున్న చర్యల గురించి జిల్లా ఎస్పీ గారు వివరాలు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల కేసులు 12 నమోదు అయినాయి. 5 మంది మృతి చెందారు. 11 మంది గాయాల పాలయ్యారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 159 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, కోర్టుకి హాజరు పరిచారు.

# తుది అంకానికి పన్ను వసూళ్లు

**-శనివారం ఒక్క రోజే రూ.2.44 కోట్ల పన్ను వసూళ్లు - నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు వెల్లడి**



**కర్నూలు ప్రతినిధి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరపాలక సంస్థ పన్ను వసూళ్లను విస్తృతం చేసింది. ఈ నెల 31తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ఆస్తి పన్నులు, తాగునీటి కొళాయి ఛార్జీల వసూళ్ళ విస్తృతం చేపట్టారు. మొండి బకాయిదారులపై కఠినంగా వ్యవహరిస్తూ, షాపులు సీజ్, తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రికార్డు స్థాయిలో ఆస్తి, ఖాళీ స్థలం పన్నులు మంగళవారం ఒక్కరోజే రూ.2.18 కోట్లు వసూలు అయినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే తాగునీటి కొళాయి చార్జీలు రూ.26 లక్షలు వసూలు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. మిగిలిన బకాయిదారులు జాప్యం చేయకుండా సత్వరమే పన్నులను చెల్లించాలని, 50% వడ్డీ రాయితీ సోమవారంతో ముగుస్తుందని పేర్కొన్నారు. ఆది, సోమవారాల్లో ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ళ కేంద్రంతో పాటు ప్రత్యేక కౌంటర్లు తెరిచే ఉంటాయన్నారు.

# అక్రమంగా వాహనాలను ఆపి భయభ్రాంతులకు గురిచేస్తే నాన్ బెయిలబుల్ కేస్ నమోదు చేస్తాం.




**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)** తేదీ 27.03.2025 రోజున నేరడిగొండ మండలం రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఉదయం ఎనిమిది గంటల సమయంలో హైవే మీద లారీలు ఆపుతున్నారని సమాచారం రాగా నేరడిగొండ పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా నేరడిగొండ మండలం రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఎటువంటి అధికారం లేకుండా మహారాష్ట్ర నుంచి నిజామాబాద్ వెళుతున్నటువంటి ఎద్దుల వాహనాలను అక్రమంగా అడ్డుకొని మరియు డ్రైవర్లు జావిద్ ఖాన్, జుబేరా?న్ లను బెదిరించడం జరిగినది. లారీలో ఎడ్లు కావు ఆవులు ఉన్నాయని లారీలలో ఎక్కిచూస్తూ లారీ డ్రైవర్లను కొట్టడానికి వెళుతూ భయభ్రాంతులకు గురి చేసినారు. కావున ఇట్టి వారిపై నేరడిగొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడినది.గమనిక ఎవరు కూడా చట్టాన్ని చేతులకి తీసుకుంటూ ఎలాంటి వాహనాలను గాని ప్రజలకు గాని ఇబ్బంది కలిగించరాదు ఏదైనా అనుమానాస్పద సమాచారం వెంటనే %ఎఞుక్రీ%100 కి గాని, ఇచ్చోడ సీఐ 8712659936 కి గాని ,ఎస్.ఐ నెరడి గొండ 8712659947 కు సమాచారం అందించగలరు.

# రంజాన్ కానుకలు పంపిణీ చేసిన చరణ్ రెడ్డి




బండి ఆత్మకూరు, మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):- రంజాన్ పర్వదినం పురస్కరించుకొని టిడిపి మండల ఇన్చార్జి నందిపాటి నరసింహారెడ్డి అల్లుడు కడప జిల్లాకు చెందిన అంబవరం చరణ్ రెడ్డి ఆయన సతీమణి సృజనా రెడ్డిలు బండి ఆత్మకూరులోని పేద ముస్లింలకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. శనివారం వారు స్థానిక టిడిపి కార్యాలయం వద్ద గ్రామంలోని సుమారు 35 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకల కిట్టను అందించారు. కానుకల్లో ఐదు కేజీల బియ్యం, కేజీ గోధుమపిండి, సేమియా, లతోపాటు మరిన్ని వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో కట్టవరమైన ఉపవాస దీక్షలు చేసి రంజాన్ పండుగ జరుపుకుంటారన్నారు. ఇందులో భాగంగా తమ వంతు సాయంగా 35 నిరుపేద కుటుంబాలకు కానుకలు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# సుంకర రాజశేఖర్ ప్రసాద్ కు హంస అవార్డు



నంద్యాల మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 30వ తేదీన ఉగాది పండుగను పురస్కరించుకుని సాహిత్య మరియు కళా రంగాలలో ప్రతిభగల కళాకారులను,సాహితీవేత్తల కృషిని గుర్తించి వారికి అత్యంత ప్రతిష్టాత్మక "కళారత్న హంస" మరియు "ఉగాది" పురస్కారాలను ప్రధానం చేయాలని నిర్ణయించి అందులో భాగంగా మన నంద్యాల ప్రముఖ సాంస్కృతిక సంస్థ "కళారాధన" కార్యనిర్వాహక కార్యదర్శి ప్రముఖ నటుడు,నంది అవార్డు,బళ్లారి రాఘవ అవార్డు తోపాటు రాష్ట్రస్థాయి కందుకూరి అవార్డు గ్రహీత అయిన మరియు చెన్నై జాతీయ స్థాయి నాటిక పోటీలలో ఉత్తమ నటుడిగా బంగారు పతకం పొందిన సుంకర రాజశేఖర ప్రసాద్ ని "కళారత్న హంస" అవార్డుకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు. 40 సంవత్సరాలుగా నాటక రంగంలో కొనసాగుతూ నాటక రంగ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషిచేస్తూ రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాల్లోనే కాకుండా విదేశాల్లో సైతం నాటక ప్రదర్శనలు ఇచ్చి ఎంతో గుర్తింపు తెచ్చుకుని ఎన్నో అవార్డులు రివార్డులు లెక్కకు మించి సన్మానాలు పొంది ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక "కళారత్న హంస" అవార్డును అందుకోబోతున్న సందర్భంగా నంద్యాలలోని ప్రముఖులు మైనార్టీ వక్ఫ్ బోర్డు మరియు న్యాయశాఖా మాత్యులు ఫారూక్ , సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు డా. చిత్తూలూరి మధుసూదన రావు, డా. జి.రవికృష్ణ, నంద్యాల జిల్లా వికలాంగుల సంఘం గౌరవాధ్యక్షులు రమణయ్య ఆర్ జి ఎం విద్యాసంస్థల అధినేత మిద్దె శాంతి రాముడు బంధుమిత్రులు హర్షం ప్రకటిస్తూ చిత్తశుద్ధితో నాటక రంగం కోసం కృషిచేసిన నిజమైన అర్హుడ్ని గుర్తించి అవార్డు ఇస్తున్నందుకు అలాగే కళాకారులను గౌరవించడమే కాకుండా కళలకు పూర్వ వైభవం తెచ్చి ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మరియు సాంస్కృతిక టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్ కి అవార్డుల కమిటీ చైర్మన్ మండలి బుద్ధ ప్రసాద్ కి మరియు కమిటీ మెంబర్స్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పారిశుద్ధ్య కార్మికులకు కానుకల పంపిణీ



బండి ఆత్మకూరు, మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):- మండల పరిధిలోని పార్నపల్లె గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ షబ్బీర్ అహ్మద్ కానుకలు పంపిణీ చేశారు. ఉగాది, రంజాన్ పర్వదినం సందర్భంగా కార్మికులకు ఇంటి అవసరాలకు ఉపయోగపడే నిత్యవసర సరుకులను గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటరాముడులతో కలిసి సర్పంచ్ శనివారం పంపిణీ చేశారు. సుమారు 24 రకాల సరుకులను వారికి పంపిణీ చేసి పారిశుద్ధ్య కార్మికులపై గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది వారి ఉదారతను చాటుకున్నారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్

**నంద్యాల ప్రతినిధి, మార్చి 29, రిపబ్లిక్ న్యూస్ :-**
ఈ ఏడాది అంతా జిల్లా ప్రజలు సుఖఃసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా లు శనివారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు ఉగాది పండుగ పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాలలో ఉగాది పండుగకు ప్రత్యేకత ఉందని.. షడ్రుచుల కలయికతో పులుపు, తీపి, వగరు, చేదు, ఉప్పు, కారం అనే ఆరు రుచుల కలయికగా ఉగాది పచ్చడిని రూపొందిస్తారని, వైద్యపరంగా ఈ ఉగాది పచ్చడి వేసవి వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుందన్నారు. ఆధ్యాత్మికంగా చూస్తే జీవితం సుఖదుఃఖాల మిశ్రమం అని చెప్పడమే ఉద్దేశ్యంగా ఉగాది జోస్యం చెబుతుందన్నారు. జీవితం శుభాశుభాల మిశ్రమం అని గ్రహిస్తూనే... రాబోయే రోజులకి సిద్ధపడాలనే సూచనని అందించేదే మన సంప్రదాయ పంచాంగం అన్నారు. అందుకనే సంవత్సరపు మొదటిరోజైన ఉగాది నాడు పంచాంగ శ్రవణం తప్పక ఆలకించాలని పెద్దలు చెబుతారని గుర్తు చేశారు. సంప్రదాయబద్ధంగా ఇంటిల్లిపాదీ బంధుమిత్రులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నారు. ఈ " శ్రీ విశ్వావసు" నామ సంవత్సరంలో.. ప్రకృతి అన్నివిధాలా కరుణించి.. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి.. సిరుల పంటలు పండాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి - ఎస్ఐ జగన్మోహన్



బండి ఆత్మకూరు, మార్చి 29, (రిపబ్లిక్ న్యూస్):– ద్విచక్ర వాహనదారులు మోటార్ సైకిల్ పై బయటికి వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా తలకు పెట్టుకోవాలని ఎస్సై జగన్మోహన్ సూచించారు. శనివారం సాయంత్రం ఆయన ఆత్మకూరు, నంద్యాల ప్రధాన రహదారిలో చర్చి వాహనదారులకు కొత్త వాహన చట్టం, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇటీవల బండి ఆత్మకూరు మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెళుతున్న ఒక యువకుడు మృతి చెందిన ఘటన జరిగిందన్నారు.కానీ ఆ యువకుడు హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే తన ప్రాణాలు కోల్పోవలసి వచ్చిందని చెప్పారు. తలకు హెల్మెట్ పెట్టుకుని ఉంటే ప్రమాదం జరిగిన పరిస్థితి మరోలా ఉండేదన్నారు. ఇలాంటి సంఘటనలు దృష్టిలో ఉంచుకొని వాహనదారులు మోటార్ సైకిల్ పై బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ తలకు పెట్టుకుని తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్సై సూచించారు. అలాగే ఆటోవాలాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. మీరు చేసే అత్యుత్సాహం,అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడి తమ ప్రాణాలను కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే దౌర్భాగ్య పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా వాహనదారులు కనీస నిబంధనలు పాటించాలని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో ఎలక్ట్రికల్ కారు బీభత్సం








**కర్నూలు ప్రతినిధి మార్చి 29 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలులోని టీడీపీ జిల్లా కార్యాలయానికి అత్యంత సమీపంలో ఓ ఎలక్ట్రికల్ కారు బీభత్సం సృష్టించింది. కారు వేగంగా వస్తూ అదుపుతప్పి 2 ఆటోలతో పాటు 2 బైకులను ఢీకొని పక్కనే ఉన్న దుకాణంలోకి వెళ్లిందని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు మొదలు పెట్టారు. కారుతో పాటు ఆటోలు, బైకులు పాక్షికంగా దెబ్బతిన్నాయి.ఈప్రమాదంలో ముగ్గురికి గాయాలైయ్యాయి.కారు అతివేగం కారణంగా ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. గాయాలైన వారిని చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు ఈఘటనపై కేసు నమోదు చేశారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి కేసు : సీసీ టీవీ ఫుటేజి విడుదల చేసిన పోలీసులు

సికింద్రాబాద్ కు చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ రాజమండ్రికి వస్తుండగా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం సంచలనం సృష్టించింది. రోడ్డు పక్కన ప్రవీణ్ రాయల్ ఎన్ ఫీల్డ్ బైకు పడిపోగా, దాని పక్కనే ఆయన మృతదేహం పడి ఉంది. అయితే, ఆయన మృతికి కారణాలు ఏంటన్నది పోస్టుమార్టంకు సంబంధించిన పూర్తి నివేదిక వచ్చిన తర్వాత చెప్పగలమని ఏపీ పోలీసులు అంటున్నారు.
ఐజీ అశోక్ కుమార్ రాజమండ్రిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ కేసు వివరాలు పంచుకున్నారు. ఈ ప్రెస్ మీట్ లో ప్రవీణ్ జాతీయ రహదారిపై ప్రయాణించిన సీసీ టీవీ ఫుటేజిని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ విడుదల చేశారు. నేషనల్ హైవేపై పలు టోల్ గేట్ల మీదుగా ప్రవీణ్ ప్రయాణించిన విజువల్స్ అందులో ఉన్నాయి. ఓ చోట ప్రవీణ్ వెనుకగా వెళ్లిన నాలుగు కార్లకు ఈ ఘటనతో సంబంధం లేదని పోలీసులు స్పష్టం చేశారు





# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్








**నంద్యాల, మార్చి, 29, రిపబ్లిక్ న్యూస్ :-**
రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ టౌన్ హాలులో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, నంద్యాల ఎఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అన్ని జిల్లాల్లో ఇఫ్తార్ విందు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది ఆధ్యాత్మిక లక్ష్య సాధన కోసం ఇస్లాంలో కొన్ని ప్రాథమిక సూత్రాలు పొందు పరచబడ్డాయని, ప్రతి రోజు ముస్లింలు ఐదు పూటలా నమాజ్ చేస్తారన్నారు. ప్రతి విషయంలోను అల్లా పట్ల విశ్వాసం కలిగి ఉండాలన్నారు. రంజాన్ నెలలో కఠోర పద్ధతిలో ఉపవాస దీక్షలో ఉంటారన్నారు. ముస్లిం మైనారిటీకి చెందిన ప్రతి వ్యక్తి తను సంపాదించిన ఆదాయంలో కొంత భాగం పేదలకు పంపిణీ చేస్తారన్నారు. ఈ ప్రాథమిక సూత్రాలను ప్రతి ముస్లిం సోదరులు పాటిస్తారన్నారు. ఈ నెలలో ప్రతి ఒక్క ముస్లిం దీక్ష పాటించే సమయంలో పవిత్రమైన జీవితాన్ని గడిపేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తారని... రంజాన్ నెలలో నెల రోజులు కట్టిన దీక్ష చేపట్టి ఆధ్యాత్మిక స్థితికి చేరుకుంటారని తెలియజేశారు. ఈ రంజాన్ నెల ఎంతో పవిత్రమైనదని అనుకున్న లక్ష్యాన్ని చేదించిన సందర్భంగా చేసుకునే సంబరం లాంటిదని ఆధ్యాత్మికతయే అంతిమ లక్ష్యంగా మనిషి తన జీవనాన్ని కొనసాగించాలి అని తెలియజేశారు. లక్ష్యసాధన అనేది ఓ నిరంతర ప్రక్రియ దీనికి హద్దులు ఏమీ లేవు ప్రాణం ఉన్నంతవరకు సాధ్యమైనంతవరకు ప్రతి ఒక్క ముస్లిం సోదరులు అల్లాహ్ కోసం జీవిస్తూ శాంతియుత జీవనం గడుపుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు అంటే ఐకమత్యంగా, సామరస్యంగా జరుపుకోవాలన్నారు. జిల్లాలో మైనారిటీ జనాభా ఎక్కువగా ఉన్నందున అందరూ కలిసికట్టుగా రంజాన్ పండుగను జరుపుకోవాలనారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో అందరూ పాల్గొనాలన్నారు. రంజాన్ మాసంలో పేద ప్రజలకు ఎక్కువ శాతం దానధర్మాలు చేస్తుంటారన్నారు. అటువంటి వారందరికీ మనం తప్పనిసరిగా చేయూతనివ్వాల్సి ఉంటుందని తెలుపుతూ జిల్లా ప్రజానీకానికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావుకు శుభాభినందనలు: మంత్రి నారా లోకేశ్



ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ప్రపంచంలోని అగ్రశ్రేణి శాస్త్రవేత్తల జాబితాను విడుదల చేసింది. అందులో ఏపీకి చెందిన ఫిజిక్స్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావుకు స్థానం లభించింది. దీనిపై ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రఖ్యాత స్టాన్ ఫోర్డ్ వర్సిటీ అగ్రశ్రేణి శాస్త్రవేత్తల జాబితాలో స్థానం సంపాదించిన ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావును అభినందిస్తున్నట్టు తెలిపారు.
ప్రకాశం జిల్లాకు చెందిన అల్లం శ్రీనివాసరావు భౌతికశాస్త్రంలో అంచెలంచెలుగా ఎదిగి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని లోకేశ్ కొనియాడారు. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ, పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి, ప్రపంచస్థాయి శాస్త్రవేత్తగా ఎదగడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. 250కి పైగా పరిశోధనా పత్రాలను సమర్పించడంతో పాటు అనేక ఆవిష్కరణలు చేసిన శ్రీనివాసరావు కృషిని ప్రశంసించారు.
విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు శు భాకాంక్షలు తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి శ్రీనివాసరావు తన విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని ఉపయోగించాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# రథ సారథులు కార్యకర్తలే

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకే ఎన్టీఆర్ తెలుగుదేశాన్ని స్థాపించారు**

**తెలుగోళ్లను సీఎం చంద్రబాబు ప్రపంచ స్థాయిలో నిలబెట్టారు**

**పార్టీ ఆవిర్భావ వేడుకల్లో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**

**ఢిల్లీలో పార్టీ కార్యాలయం కోసం దరఖాస్తు చేశాం: టీడీపీపీ నేత లావు**



న్యూఢిల్లీ, మార్చి 29(ఆంధ్రజ్యోతి): 'తెలుగుదేశం పార్టీ మాకు కన్న తల్లితో సమానం. టీడీపీని నడిపించే రథ సారథులు కార్యకర్తలే. వారి కోసం మేం పనిచేస్తాం' అని కేంద్ర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం ఇక్కడ టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. పార్టీ జెండాను లావు శ్రీకృష్ణదేవరాయలు ఎగురవేసి, కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. 'సీఎం చంద్రబాబు, లోకేశ్ నాయకత్వంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తాం. తెలుగువారికి జరుగుతున్న అన్యాయాన్ని ఆపేందుకు, తెలుగువారికి దేశ, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉండాలనే కాంక్షతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ఈ దేశంలో ఎన్నో పార్టీలు వచ్చి కాలగర్భంలో కలిసిపోయాయి. టీడీపీ మాత్రం గత 43 ఏళ్లలో ఎన్నో చారిత్రాత్మక ఘటనలకు వేదికగా నిలిచింది. అందుకు కారణం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, పార్టీ కార్యకర్తలే. టీడీపీ బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచి ప్రోత్సహించింది. అందుకు మా కుటుంబమే ఉదాహరణ. ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన ఎర్రన్నాయుడుకు 25 ఏళ్లకే టికెట్ ఇచ్చి ఎన్టీఆర్ ఎమ్మెల్యేను చేశారు. ఎర్రన్నాయుడు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎదగడంలో టీడీపీ వెన్నంటి నిలిచింది. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెడితే సీఎం చంద్రబాబు తెలుగువారికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చారు. ఇప్పుడు నారా లోకేశ్... ఎన్టీఆర్, చంద్రబాబు నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ పార్టీని నడిపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో టీడీపీని అడ్రస్ లేకుండా చేస్తామని కొంతమంది సవాల్ విసిరారు. వారే అడ్రస్ లేకుండా పోయారు. రాష్ట్రం బాగుండాలి. దేశం బాగుండాలన్న భావన టీడీపీది. ఏపీ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సర్వనాశనం అయిన రాష్ట్రాన్ని గాడినపెట్టేందుకు, ఎన్నికల హామీలను నెరవేరుస్తూ, రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. సీఎం విజన్ స్వర్ణాంధ్ర 2047ను సాకారం చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలి.' అని రామ్మోహన్‌నాయుడు అన్నారు.ఇటీవల కేంద్రాన్ని ఢిల్లీలో టీడీపీ కార్యాలయం కోసం స్థలం కేటాయించమని అడిగామని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఈ మధ్యకాలంలో అన్ని పార్టీల ఆఫీసుల కోసం ఢిల్లీలో స్థలాలు ఇస్తున్నందున టీడీపీకి కూడా స్థలం ఇస్తే పార్టీ కార్యాలయం కట్టుకుంటామని దరఖాస్తు పెట్టుకున్నామని తెలిపారు. నెల రెండు నెలల్లో స్థలం ఇస్తామని కేంద్రం తెలిపిందన్నారు.టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు 60 వేల మంది కార్యకర్తలు, నాయకులతో శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 43 ఏళ్లుగా పార్టీ వెన్నంటి ఉన్న కార్యకర్తలు, నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అధికారం కోసం కాకుండా తెలుగు జాతిని అన్ని విధాలా ముందుంచాలన్న లక్ష్యంతో ప్రజలే ముందు అనే నినాదంతో టీడీపీ పనిచేస్తోందన్నారు.

# ఉగాది పచ్చడి పరమార్థం

# యువత తెలుసుకోవాలి

**- షడ్రుచుల సమ్మేళనమే జీవితం - ఉగాదికి తెలుగు లోగిళ్లు ముస్తాబుకు సిద్ధం**

కర్నూలు బ్యూరో,
మార్చి 29( రిపబ్లిక్ న్యూస్):

**ఉగాది పండుగ పర్వదినం సంతోషాలను తీసుకొని రానే వస్తుంది. తెలుగు సంవత్సరాది ఉగాది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులో నింపాలని తెలుగు ప్రజలు ఆశిస్తున్నారు.**

**ఈ పండుగ ప్రత్యేకత**

**ఉగాది పచ్చడి గురించి తప్పకుండా యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ పరమార్థాన్ని తెలుసుకుంటే జీవితం సాఫీగా ముందుకు సాగిపోతుంది.**

**తెలుగు సంవత్సరాదికి సరిగ్గా వారం సమయం ఉంది. రాబోయే విశ్వావసు ఏడాది కోసం తెలుగు లోగిళ్ళు సన్నద్ధమవుతున్నాయి. మార్చి 30వ తేదీన ఉగాది పండగను జరుపుకోనున్నారు. ఇక ఉగాది అనగానే అందరికీ మొదట గుర్తొకు వచ్చేది ఉగాది పచ్చడి**

అయితే ఈ పచ్చడిని అందరూ రుచి చూస్తారుగానీ ఎందుకు అన్నది మాత్రం చాలా మంది యువత కు తెలియదు.

యువతరం ఈ ఉగాది పచ్చడి వెనకున్న పరమార్థం తప్పక తెలుసుకోవాలని పండితులు చెబుతున్నారు. ఉగాది పచ్చడి అనేది జీవితంలోని అనుభవాలను సూచిస్తుందని అంటున్నారు. అందులో వేసే ఒక్కో రుచికి, జీవితంలోని ఒక్కో భావానికి ప్రతీక అని చెబుతున్నారు. అందుకే ఉగాది పచ్చడిలోని షడ్రుచుల (6 రుచులు) అర్థం తెలుసుకుంటే జీవిత పరమార్థం అర్థమైనట్టేనని అంటున్నారు. మంచి లక్ష్యంతో ముందుకు సాగుతారని అంటున్నారు.

## తీపి (బెల్లం)

ఉగాది పచ్చడిలో ముఖ్యంగా వినియోగించే పదార్థాల్లో మొదటిది బెల్లం. ఇది నోటికి తీపిని అందించడమే కాదు, జీవితంలోని తీపిని గురించి కూడా చెబుతుంది. జీవితంలో సంతోషం, విజయాలు ఉంటాయి. అవి దక్కినప్పుడు వాటిని ఆస్వాదిస్తూ కృతజ్ఞతతో ముందుకు సాగాలి. ఆనందకరమైన క్షణాలను ఇతరులతో పంచుకోవాలి.చేదు (వేప పువ్వు) :ఉగాది పచ్చడిలో కచ్చితంగా వాడాల్సింది వేపపువ్వు. ఇది జీవితంలో ఎదురయ్యే బాధలు, కష్టాలు, దు:ఖాలకు గుర్తు. మనిషి జీవితంలో కష్టాలు అత్యంత సహజం. తీపిలాంటి సంతోషకరమైన సందర్భాలతోపాటు



చేదులాంటి బాధలూ ఉంటాయని దీనర్థం. అందుకే ఎలాంటి బాధలు, కష్టాలు ఎదురైనా కుంగిపోకుండా ముందుకు సాగాలనే అంతరార్థం ఇందులో ఉంటుంది.

## పులుపు (చింతపండు) :

ఉగాది పచ్చడిలో పులుపు కోసం చింతపండును ఉపయోగిస్తారు. ఈ పులుపు రుచి కాసేపటి తర్వాత విసుగును కలిగిస్తుంది. జీవితంలో కూడా ఒడిదుడుకులు, కష్టనష్టాలు వచ్చినప్పుడు వాటిని భరించలేక అసహనానికి గురవుతుంటారు. సమస్యలపై విసుక్కుంటూ ఉంటారు. ఇలాంటప్పుడే సహనంతో, ఓర్పుతో భరిస్తూ నిరుత్సాహపడకుండా ముందుకు సాగాల్సి ఉంటుంది. ఈ విషయాన్నే ఉగాది పచ్చడిలోని పులుపు సూచిస్తుందని పండితులు చెబుతున్నారు.

## కారం కోపానికి నిదర్శనం

ఉగాది పచ్చడిలో కారం కూడా వినియోగిస్తారు. ఇది కోపానికి నిదర్శనం. జీవితంలో మనం కోపగించుకోవడం, ఇతరుల కోపానికి గురికావడం సహజం. ఇలాంటి పరిస్థితుల్లో సంయమనం కోల్పోకూడదనేది ఇక్కడ అంతరార్థం. అంతేకాకుండా కఠినపరిస్థితులకు ఇది సంకేతం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచిస్తుంది. 5. ఉప్పు :ఇది ఉత్సాహానికి, ఆసక్తి నిదర్శనం. కూరలో ఎన్ని ఉన్నా ఉప్పులేకుంటే దాన్ని తినడానికి ఎవ్వరూ ఉత్సాహం, ఆసక్తి చూపించరు. ఇదే విధంగా జీవితంలోనూ కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతూ ఉత్సాహంగా ముందుకు సాగిపోవాలనే అంతరార్థం ఉప్పులో ఉంటుందని చెబుతున్నారు. అందుకే ఉగాది పచ్చడిలో ఉప్పు వేస్తారట.

## వగరు (మామిడి)

దీన్ని సవాళ్లకు పర్యాయపదంగా వాడుతారు. జీవితంలో చాలా సార్లు సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాంటప్పుడు యుద్ధరంగం లాంటి జీవితంలో సమర శంఖం పూరించాలే తప్ప, పారిపోకూడదని ఈ రుచి తెలుపుతుందట. ఎలాంటి కఠిన సవాళ్లనైనా ఎదిరించి గెలుపు బాటలో సాగిపోవాలని ఇది సూచిస్తుంది.ఇలా ఈ ఆరు రుచుల అంతరార్థాన్ని అర్థం చేసుకుంటే ఎవ్వరైనా జీవితంలో ముందుకు సాగుతారని పండితులు చెబుతున్నారు.



# సాంప్రదాయాల తెలుగు వెలుగు యుగాది..!!



**నేడు ఉగాది పండుగ సందర్భంగా**

సంప్రదాయ తెలుగు వెలుగు యుగాది
తెలుగు సంస్కృతికి నిలువెత్తు ఉగాది
శిశిరం చిన్నగా వొదిలేసి వెళ్లిపోతే
వసంతానికి స్వాగతం పలికిన వనమాలి..

లేత చిగుర్లు ఆరగించి ఆలపించే
వసంతపు అతిధి కోకిలమ్మ గానాలు
కాలానికి పూసిన పసిడి రెమ్మలు
కొమ్మ రెమ్మల్లో వికసించిన పువ్వులు..

జీవితంలో షడ్రుచులను ఆరగిస్తూ
ఆనంద దుఃఖ అన్వయపు జీవితంలో
ప్రతి మనిషికీ సందేశం పంపుతూ
సత్యాన్వేషణ మొదలెట్టె ఎండల పర్వం..
కాలానికి పసిడి కాంతుల వెదజల్లుతూ
భవిష్యత్తుకు బాటలు వేసే పంచాంగం

శుభాలకు శ్రీకరమై ప్రకృతికి ఆకారంగా
మామిడి తోరణాల గృహ లక్ష్మీ పండుగ.

వసంతుడు సంతోషంతో అడుగుపెడుతూ
ప్రకృతిని మేల్కొల్పిన శుభతరుణం
కొత్త సృష్టికి సరికొత్త అందాలు సంతరించి
చిరునవ్వుల అంకురపు వలపుల పండుగ..

చిత్త శుద్ధి కార్య దీక్షను కలగలిపిన విజయం
ఆనంద ఫలాల లోగిళ్ళ సోపానం
గ్రహ రాశుల దశలు మార్చు ప్రయాణం
జీవిత ప్రతి ఫలమే అందించే ఉగాది...

పంచెకట్టు చీరె కట్టు తెలుగు కట్టు బొట్టు
తెలుగు సాంప్రదాయాలకు ప్రతిరూపంగా
తర తరాల తెలుగు రుచుల ఆస్వాదనల
పరవశించే పరిమళాల నూతన వస్త్రం..

బోసిపోయిన నెలకు పచ్చ తొడుగు తొడిగి
కొత్త ఆకుల వర్ణ శోభతో తులతూగుతూ
సరి కొత్త హంగులతో చైత్ర రథం కదిలితే
నవ కాంతులతో ముసి ముసి నవ్వులు నవ్వే
వనకాంత..



కొప్పుల ప్రసాద్
నంద్యాల
9885066235

# ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించండి

**దేశవాళి వరి వంగడాలను సాగుచేయండి**

**ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల,మార్చి 29, రిపబ్లిక్ న్యూస్ :-
జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం గోస్పాడు మండలం జిల్లె గ్రామంలోని రైతు బాల మద్దిలేటి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి ప్రకృతి వ్యవసాయ విధానాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలనిచ్చే ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండించడం వల్ల అధిక లాభాలు రావడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించిన వారమవుతామన్నారు. దేశవాళి వరి వంగడాలను సాగుచేసే విధానం, ప్రకృతి వ్యవసాయ నిబంధనలు పాటించడం ద్వారా రైతులకు వచ్చే నికర ఆదాయాన్ని బాల మద్దిలేటిని అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి సేంద్రియ పద్ధతులను అవలంబించడం ప్రధాన లక్ష్యం కావాలన్నారు. ఈ విధానంలో ఉపయోగించే జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం వంటి ప్రాకృతిక ఇన్పుట్లు నేల సారవంతతను పెంచి, పంట దిగుబడిని మెరుగుపరచడంలో సహాయపడతాయన్నారు. దేశవాళి వరి వంగడాలను పెంచడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి వ్యయాన్ని



తగ్గించుకోవడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించవచ్చని తెలపారు. మాపిల్లై సాంబా (%=వఽ%), శివన్ సాంబా(%ఋష్ట్రఋవ%), పుంగర్ (%=వఽఽఅంష్ట్ర%),నల్ల బియ్యం, కుజుపటలియా (%ఔష్ట్రఋవ%), నవర బియ్యం (%=వఽ%), చిట్టి ముత్యాలు(%ఔష్ట్రఋవ%), మైసూర్ మల్లిగై(%ఔష్ట్రఋవ%), గోదావరి ఇసుకలు (%శ్రీఅస్త్రష్ట్ర ఎతీశీఋఅ%), రత్నచోడి(%ఋష్ట్రఋవ%), రక్తశాలి(%ఋతీని తీవఽ%) వంటి దేశవాళి వరి వంగడాలను సాగుచేస్తున్న విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అలాగే డ్రోన్ ఆపరేషన్ పై డ్రోన్ పైలట్ గా శిక్షణ పొందిన సునీత ప్రకృతి వ్యవసాయంలో కీలకమైన జీవామృతం పిచికారిని డ్రోన్ ద్వారా కలెక్టర్ సమక్షంలో ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. డ్రోన్ వినియోగం ద్వారా, వ్యవసాయ కార్మిక లోటును అధిగమించి, సమయాన్ని ఆదా చేసుకోవడంతో పాటు, సమర్థవంతంగా పెస్టిసైడ్, జీవామృతాన్ని పంటలపై పిచికారీ చేయవచ్ని అలాగే ఈ వినూత్న ప్రయోగం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృత స్థాయిలో అమలు చేయడానికి అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. బాల మద్దిలేటి ఇన్పుట్ షాపును కూడా సందర్శించి, ప్రకృతి



వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించి, రైతులకు అధిక ఆదాయాన్ని అందించేందుకు అవసరమైన మార్గదర్శకాలు సమగ్రంగా రూపొందించుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృత స్థాయిలో ప్రోత్సహించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు, శాస్త్రీయ పరిశోధనలు, మార్కెట్ లింకేజెస్ అవసరమని వ్యవసాయ అధికారులు కలెక్టర్ వివరించారు. దేశవాళి వరి వంగడాల పెంపకం ద్వారా భవిష్యత్తులో వ్యవసాయంలో స్వావలంబన సాధించవచ్చని రైతులు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఆళ్లగడ్డ డివిజన్ ఎడిఎ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, మండల వ్యవసాయ అధికారి, గ్రామ సర్పంచు, ఇతర వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



తెలుగు సంవత్సరాది ఉగాది. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. మన ముంగిళ్ళకు వచ్చిన ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. ఉగాది పండుగ ఈసారి విశ్వావసు అనే గంధర్వుడి పేరిట వచ్చిందని, ఈ ఉగాది పండుగకు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వకంగా శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.
"జీవితం కష్టసుఖాల సమ్మేళనం. మన ఉగాది పచ్చడిని అందుకు నిదర్శనంగా భావిస్తాం. గత ప్రభుత్వ పాలన కష్టాలమయం కాగా, ఇప్పుడు ప్రజలకు సుఖాలను అందించే మంచి పాలన ఏపీలో ప్రజల ముంగిటనకు వచ్చింది. చైత్రమాసపు శోభతో వసంతాన్ని మోసుకువచ్చిన శ్రీ విశ్వావసు నామ ఉగాది తెలుగు లోగిళ్లను సిరిసంపదలతో పచ్చగా ఉంచాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ వివరించారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com